الْأَحَادِيثُ الضَّعِيفَةُ وَالْمَوْضُوعَةُ

# బలహీనమైన, కాల్పనికమైన హదీసులు

(1) عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ يَوْمَ الْجُمُعَةِ ثَمَانِينَ مَرَّةً غَفَرَ اللهُ لَهُ ذُنُوبَ ثَمَانِينَ عَامًا، فَقِيلَ لَهُ: كَيْفَ الصَّلَاةُ عَلَيْكَ يَا رَسُولَ اللهِ؟ قَالَ: تَقُولُ: اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَنَبِيِّكَ وَرَسُولِكَ النَّبِيِّ الْأُمِّيِّ وَتَعْقِدُ وَاحِدًا». رَوَاهُ الْخَطِيبُ.

1) హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జుమారోజు నాపై ఎనభై సార్లు దరూద్ పంపే వారి ఎనభై సంవత్సరాల పాపాలను దేవుడు మన్నిస్తాడు.

ఎవరో, "దైవప్రవక్తా! మీపై ఏమని దరూద్ పంపాలి?" అని అడగగా, అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు:

"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ నబియ్యిక వరసూలికన్నబియ్యిల్ ఉమ్మియ్యి"

ఆ తర్వాత ఆయన "దీన్ని ఒక సారి దరూద్ పంపినట్లుగా భావించండి" అని చెప్పారు. (ఖతీబ్).

## గమనిక:

పై హదీసు కల్పితమైనది. వివరాల కోసం అల్బానీగారి సిల్సిలతుల్ అహాదీసు జయీఫా వల్ మౌజూఅ గ్రంథం మొదటి సంపుటిలోని 215వ హదీసు చూడండి.

(٢) عَنْ يُونُسَ مَوْلَى بَنِي هَاشِمٍ قَالَ: قُلْتُ لِعَبْدِ اللهِ بْنِ عَمْرٍو أَوِ ابْنِ عُمَرَ كَيْفَ الصَّلَاةُ عَلَى النَّبِيِّ ﷺ؟ قَالَ: «اللَّهُمَّ اجْعَلْ صَلَوَاتِكَ وَبَرَكَاتِكَ وَرَحْمَتَكَ عَلَى سَيِّدِ الْمُسْلِمِينَ وَإِمَامِ الْمُتَّقِينَ وَخَاتَمِ النَّبِيِّينَ مُحَمَّدٍ عَبْدِكَ وَرَسُولِكَ وَإِمَامِ الْخَيْرِ وَقَائِدِ الْخَيْرِ اللَّهُمَّ ابْعَثْهُ يَوْمَ الْقِيَامَةِ مَقَامًا مَحْمُودًا يَغْبِطُهُ الْأَوَّلُونَ وَالْآخِرُونَ وَصَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ». رَوَاهُ إِسْمَاعِيلُ الْقَاضِي فِي فَضْلِ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ

teluguislam.net



2) హాషిమ్ తెగవారిచేత స్వేచ్ఛనొసగబడిన బానిస యూనుస్ (రజి) కథనం: నేను అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌గారినో లేక ఇబ్నె ఉమర్ గారినో అడిగాను, "దైవప్రవక్త (సల్లం)పై దరూద్ ఎలా పంపాలి?" అని. దానికాయన ఈ విధంగా పఠించమని ఉపదేశించారు. "అల్లాహుమ్మజ్ అల్ సలవాతిక వ బరకాతిక వరహ్మతిక అలా సయ్యిదిల్ ముస్లిమీన వ ఇమామిల్ ముత్తఖీన వ ఖాతిమిన్నబియ్యీన ముహమ్మదిన్ అబ్దిక వ రసూలిక వ ఇమామిల్ ఖైరి వ ఖాయిదిల్ ఖైరి అల్లాహుమ్మబ్ అస్‌హు యౌమల్ ఖియామతి మఖామం మహ్మూదన్ యగ్‌బితహుబిహిల్ అవ్వలూన వ ఆఖిరూన వ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ".

(దేవా! ముస్లింల నాయకుడు, దైవభీతిపరులకు ఇమాము, అంతిమ దైవప్రవక్త, నీ దాసుడు, నీ సందేశహరుడు, మంచికి మారుపేరు, సాఫల్య దిశానిర్దేశి అయిన ముహమ్మద్‌పై నీ కరుణాకటాక్షాలను, శుభాలను అవతరింపజేయి. దేవా! ప్రళయ దినాన ఆయనకు మఖామె మహ్మూద్‌ను ప్రసాదించు. ఇంకా నీవు ఇబ్రాహీమ్‌ను, ఆయన పరివారాన్ని కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన పరివారాన్ని కూడా కరుణించు. (ఖాజీ దీనిని ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలో పేర్కొన్నారు.)

## గమనిక:

ఆధారాల రీత్యా ఈ హదీసు బలహీనమైనది. వివరాలకోసం అల్‌బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలోని 61వ హదీసు చూడండి.

٣ «مَنْ صَلَّى عَلَيَّ مَرَّةً لَمْ يَبْقَ مِنْ ذُنُوبِهِ ذَرَّةٌ»

3) ఎవరయినా నా మీద ఒకసారి దరూద్ పంపితే అతని పాపాలన్నీ ఒక్కటీ మిగలకుండా క్షమించబడతాయి.

## గమనిక:

ఈ హదీసు కాల్పనికమైనది. వివరాలకోసం 'కష్ఫుల్ ఖిఫా' రెండోసంపుటి 2516 వ హదీసు చూడండి.

٤ «مَنْ حَجَّ حَجَّةَ الإِسْلَامِ وَزَارَ قَبْرِي وَغَزَا غَزْوَةً وَصَلَّى عَلَيَّ فِي الْمَقْدِسِ لَمْ يَسْأَلْهُ اللهُ فِيمَا افْتَرَضَ عَلَيْهِ».

4) ఎవరయినా ఇస్లాం స్వీకరించిన స్థితిలో హజ్‌యాత్ర చేసి, నా సమాధిని సందర్శించి, జిహాద్ చేసి, బైతుల్ మఖ్దిస్‌లో ఉండి నాపై దరూద్ పంపితే, దేవుడు అతన్ని విధుల గురించి అడుగడు.

## గమనిక:

పై హదీసు కల్పితమైనది. వివరాలకోసం "సిల్ సిలతుల్ అహాదీసుజ్జయీఫా వల్ మౌజూఆ" గ్రంథం మొదటి సంపుటి 204వ హదీసు చూడండి.

(٥) الصَّلَاةُ عَلَى النَّبِيِّ ﷺ أَفْضَلُ مِنْ عِتْقِ الرِّقَابِ. رَوَاهُ التَّيْمِيُّ.

5) దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపటం బానిసని విముక్తం చేయటం కన్నా శ్రేష్ఠమైనది. (తైమీ)

## గమనిక:

ఈ హదీసు కల్పితమైనది. వివరాలకోసం "అల్‌మఖాసిదుల్ హసనా" గ్రంథం 630వ హదీసు చూడండి.

(٦) عَنْ سَهْلِ بْنِ سَعْدٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «لَا وُضُوْءَ لِمَنْ لَمْ يُصَلِّ عَلَى النَّبِيِّ ﷺ». رَوَاهُ الطَّبْرَانِيُّ.

6) హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) తన తండ్రి నుండి ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపకుండా వుజూ చేస్తే ఆ వుజూ నెరవేరదు. (తబ్రానీ)

## గమనిక:

ఈ హదీసు బలహీనమైనది. వివరాల కోసం అల్‌బానీగారి 'జయీఫ్ జామే సగీర్' గ్రంథం ఆరవ సంపుటి 6331 వ హదీసు చూడండి.

(٧) «كُلُّ الأَعْمَالِ فِيْهَا الْمَقْبُوْلُ وَالْمَرْدُوْدُ إِلَّا الصَّلَاةُ عَلَيَّ فَإِنَّهَا مَقْبُوْلَةٌ غَيْرُ مَرْدُوْدَةٍ».

7) ఆచరణలన్నిటిలో కొన్ని దైవసన్నిధిలో స్వీకరించబడతాయి. మరికొన్ని స్వీకరించబడవు.కాని నాకోసం పఠించబడిన దరూద్ ఎల్లప్పుడూ స్వీకరించబడుతుంది. అది ఎన్నడూ తిరస్కరించబడదు.

teluguislam.net



## గమనిక:

ఈ హదీసు బలహీనమైనది. వివరాలకోసం "అల్ ఫవాయిదుల్ మజ్మూఆ ఫిల్ అహాదీసిల్ మౌజూఆ "గ్రంథంలోని 1031వ హదీసు చూడండి.

٨ عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ إِذَا سَلَّمَ النَّبِيُّ ﷺ مِنَ الصَّلَاةِ قَالَ ثَلَاثَ مَرَّاتٍ: «سُبْحَانَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُونَ، وَسَلَامٌ عَلَى الْمُرْسَلِينَ، وَالْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ». رَوَاهُ أَبُو يَعْلَى[1] (حسن)

8) హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: దైవ ప్రవక్త (సల్లం) సలాం చేసి నమాజ్ ముగించిన తర్వాత మూడుసార్లు ఈ విధంగా ప్రార్థించేవారు:

"సుబ్హాన రబ్బిక రబ్బిల్ ఇజ్జతి అమ్మా యసిఫూన్ వ సలామున్ అలల్ ముర్సలీన్ వల్హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్".

నీ ప్రభువు పరిశుద్ధుడు, గొప్ప గౌరవోన్నతులు కలవాడు, వారు కల్పిస్తున్న అన్ని విషయాలకూ అతీతుడు. దైవప్రవక్తలపై శాంతి వర్షించుగాక! సకలలోక ప్రభువే సకల స్తోత్రాలకూ అర్హుడు. (అబూయాలా -హసన్)

## గమనిక:

ఈ హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనది. వివరాలకోసం జయీఫ్ జామె సగీర్ 4419, అజ్జయిఫా 4201లు చూడండి.